విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

భారత తొలి ప్రధాని, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని మండలాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో బాలల దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నెహ్రూ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించాక.. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం పలు రకాల పోటీలు, స్టాళ్ల నిర్వహణలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించి అభినందించారు.

– సాక్షి నెట్‌వర్క్


ఖమ్మంక్రైం: చిన్నారులతో శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్ పర్సన్ హృదయ్ మీనన్


ఖమ్మం సహకారనగర్: నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేస్తున్న రెజొనెన్స్ శ్రీనగర్ డైరెక్టర్


కామేపల్లి: ముచ్చర్ల అంగన్‌వాడీ కేంద్రంలో నెహ్రూ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం


ఖమ్మం సహకారనగర్: విజేతలకు బహుమతులు అందిస్తున్న హార్వెస్ట్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్


రఘునాథపాలెం: వేపకుంట్ల పాఠశాలలో..


ఖమ్మం సహకారనగర్: శ్రీచైతన్య ఒలంపియాడ్‌లో


ఖమ్మం సహకారనగర్: అభ్యసన పాఠశాలలో..

అభివృద్ధిని చూసే రెండుసార్లు ఆదరించారు..


రఘునాథపాలెం: బూడిదంపాడు ప్రచారంలో మాట్లాడుతున్న పువ్వాడ


రుద్రప్రదీప్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/రఘునాథపాలెం: స్థానికుడిని కావడంతోనే ఇక్కడ ప్రజలకు అవసరమైన పనులను చేయగలిగానని, తాను చేసిన అభివృద్ధి పనులు చూసే ప్రజలు తనను రెండుసార్లు గెలిపించారని ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. బీజేపీ నాయకుడు రుద్ర ప్రదీప్ పువ్వాడ సమక్షంలో మంగళవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా 24వ డివిజన్ సభ, రఘునాథపాలెం మండలం బూడిదంపాడులో నిర్వహించిన రోడ్డు షోలో పువ్వాడ మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి, ఖమ్మంను అంటి పెట్టుకొని తాను ఇక్కడ చేసిన పనులను నేనే చేశానని కాంగ్రెస్ అభ్యర్థి చెప్పుకుంటున్నాడని విమర్శించారు. ఇక్కడ ప్రజల సమస్యలను పట్టించుకునే అర్హుడిని కాకుండా అనర్హుడిని అందలం ఎక్కించినందుకు బాధపడుతున్నానని, స్వార్థం, అవకాశవాదానికి నిలువెత్తు నిదర్శనంగా ఉన్న వ్యక్తిని ఎలా గెలిపించానో అతడికి తెలుసునని అన్నారు. నిస్వార్థంగా పని చేసే రుద్ర ప్రదీప్ లాంటి వ్యక్తులు మనకు అవసరం అన్నారు. ఖమ్మం నగరంలోని ప్రతి డివిజన్‌లో కనీసం 100 మందికి పైగా పేర్లు పెట్టి పిలవగలనని, కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కనీసం పది మంది నాయకుల పేర్లు పిలవగలడా అని సవాల్ విసిరారు. ఒక్కనాడు ఏ గ్రామాల్లోనూ తిరగని తుమ్మల నేడు మండల అభివృద్ధి నేనే చేశానంటూ చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కరోనా సమయంలో ప్రజల మధ్య ఉండి పని చేశానని గుర్తు చేశారు. వచ్చే ఎన్నికల్లో అందరం కలిసికట్టుగా పని చేసి కేసీఆర్‌ను ముచ్చటగా మూడోసారి ముఖ్యమంత్రిని చేసి ఖమ్మంను మరింత అభివృద్ధి చేసుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో మేయర్ పునుకొల్లు నీరజ, డీసీసీబీ చైర్మన్ కురాకుల నాగభూషణం, సర్పంచ్ మీరా, ఎంపీటీసీ సత్యవతి అప్పారావు, టౌన్ ప్రెసిడెంట్ పగడాల నాగరాజు, పిల్లి విజయ్‌పాల్, డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు రెహమాన్, గోలి రామారావు, రామలక్ష్మి, నాగలక్ష్మి, తాజ్ ఉద్దీన్ తదితరులు ఉన్నారు.

పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం..


పార్టీలో చేరిన వారితో పొంగులేటి శ్రీనివాసరెడ్డి


నేలకొండపల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న యువత

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కూసుమంచి: కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామాలకు చెందిన వారు పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈమేరకు గంగబడంతండాకు చెందిన 50 కుటుంబాలు, వాల్యాతండాకు చెందిన మాజీ సర్పంచ్ బానోత్ శ్రీను, వార్డు సభ్యుడు నరేష్‌తో పాటు 150 కుటుంబాల వారు పార్టీలో చేరగా వారిని పొంగులేటి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వీరితో పాటు జక్కేపల్లి ఎస్సీ కాలనీకి చెందిన మరో 20 కుటుంబాలు, కేశ్వాపురం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు ఇంటూరి నారాయణ, సొసైటీ డైరెక్టర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, పోటు గణపతి, బిక్కసాని హరీశ్‌తో పాటు పలు కుటుంబాలు పొంగులేటి సమక్షంలో పార్టీలో చేరారు. కాగా, కూసుమంచి మండల టీడీపీ అధ్యక్షుడు మందపల్లి కోటేశ్వరరావు, నాయకులు నల్లమల గోపీనాథ్, కట్టా వెంకటరమణ, కృష్ణ, రంగయ్య తదితర నాయకులు పొంగులేటిని కలిసి ఎన్నికల్లో తమ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, ఎంపీటీసీ సుజాత, నాయకులు సుధాకర్‌రెడ్డి, నాగండ్ల నర్సింహారావు, అంజయ్య, జనార్దన్, రామకృష్ణ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటి గెలుపునకు విస్తృత ప్రచారం..

నేలకొండపల్లి/ఖమ్మంరూరల్: పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ.. మంగళవారం ఆయన అనుచరులు, అభిమానులు విస్తృత ప్రచారం చేశారు. ఈనేపథ్యాన నేలకొండపల్లి మండలంలోని జనసేన పార్టీకి చెందిన 500 మంది పార్టీలో చేరగా..మోరం సురేందర్, మామిడి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యాన యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు పొంగులేటి హర్షారెడ్డి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా ఖమ్మంరూరల్ మండలం కస్నాతండా, దారేడులో కాంగ్రెస్ నాయకుడు పొంగులేటి ప్రసాద్‌రెడ్డితో కలిసి సీపీఐ జిల్లా సమితి సభ్యుడు పుచ్చకాయల కమలాకర్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అనంతరం తండాలో పలు కుటుంబాలను ప్రసాద్‌రెడ్డి పరామర్శించి ఓదార్చారు. ఈకార్యక్రమాల్లో సీపీఐ నాయకులు అజ్మీరా రామ్మూర్తినాయక్, ఆశ, బానోత్ రాంమూర్తి, బత్తిని సీతారాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, వంగవీటి నాగేశ్వరరావు, చిదుమల జానారెడ్డి, మైశా శంకర్, మామిడి వెంకన్న, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశా..


ఖమ్మంరూరల్: గొల్లగూడెంలో మాట్లాడుతున్న కందాళ ఉపేందర్‌రెడ్డి


కూసుమంచి: పాలేరులో మాట్లాడుతున్న ఎంపీ నామా నాగేశ్వరరావు

ఎన్నికల ప్రచారంలో పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్

ఖమ్మంరూరల్: గత ఐదేళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పని చేశానని, మరోసారి ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే ప్రజల రుణం తీర్చుకుంటానని పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏదులాపురం, గొల్లగూడెం, ముత్తగూడెం, ఆరేకోడు, చింతపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో కందాళ పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయా సభల్లో కందాళ మాట్లాడుతూ.. గత అయిదేళ్లుగా రాజకీయాలకతీతంగా ఎవరు వచ్చినా సాయం చేశానని, పాలేరు ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని ఆ తర్వాతే ఎవరైనా అన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవన్నీ తూచా తప్పకుండా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తామని పేర్కొన్నారు. నన్ను లోకల్ కాదంటున్న వారు వారు ఎక్కడి నుంచి వచ్చారో ప్రజలకు తెలుసునని, అభివృద్ధి ఎవరితో సాధ్యమవుతుందో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఒక్క ఏదులాపురం గ్రామంలోనే రాజకీయాలకు అతీతంగా రూ.వందల కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. మళ్లీ వచ్చే బీఆర్ఎస ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా తానే ఉండి నియోజకవర్గంలోని ప్రతీ గ్రామంలో మట్టి రోడ్లు లేకుండా సీసీ రోడ్లు వేయిస్తానని హామీ ఇచ్చారు. ఎంపీ నామా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఎప్పుడో ఒకసారి మన ఊళ్లోకి వచ్చి వెళ్లే వాళ్లు కావాలా? మీకు నిత్యం అందుబాటులో ఉంటూ పాలేరు ప్రజలే తన కుటుంబసభ్యులుగా భావించే కందాళ కావాలో వీరే నిర్ణయించుకోవాలని ఓటర్లకు సూచించారు. మీ అందరి ఇంటి బిడ్డలా, పెద్దన్నలా అందరి కష్టసుఖాల్లో పాలుపంచుకొంటూ, తోడుగా ఉన్న ఏకైక ఎమ్మెల్యే కందాళను మరోసారి దీవించి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలేరు ఎన్నికల సమన్వయకర్త బానోత్ చంద్రావతి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

అంగన్‌వాడీ కేంద్రానికి సామగ్రి వితరణ


వితరణగా అందించిన సామగ్రి

కామేపల్లి: మండలంలోని జాస్తిపల్లి-1 అంగన్‌వాడీ కేంద్రానికి ఖమ్మంకు చెందిన కోరుకొండ అనంతరామారావు సుమారు రూ.15 వేలు విలువైన కూర్చీలు, బల్లలు, ఇతర సామగ్రిని మంగళవారం అంగన్‌వాడీ టీచర్ ఉమాదేవికి అందజేశారు. ఈ సందర్భంగా గర్భిణులు, చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు.

‘హార్వెస్ట్’లో బాస్కెట్‌బాల్ కోర్టు ప్రారంభం

ఖమ్మం స్పోర్ట్స్: నగరంలోని హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్‌లో రూ.7 లక్షల వ్యయంతో నిర్మాణం చేపట్టిన బాస్కెట్ బాల్ కోర్టు మంగళవారం మాజీ ఎమ్మెల్యే చంద్రావతి ప్రారంభించారు. అనంతరం హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.విమారుత్, ప్రిన్సిపాల్ ఆర్.పార్వతీరెడ్డిలు మాట్లాడుతూ.. రాష్ట్ర, జాతీయ పోటీల్లో రాణిస్తున్న తమ విద్యార్థులకు అన్ని క్రీడా సదుపాయాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ఈ కోర్టును ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు.

19న నెలనెలా వెన్నెల

ఖమ్మంగాంధీచౌక్: మెప్పు కోసం కాదు, మార్పు కోసం, రేపటి మంచి కోసం నినాదంతో నిర్వహించబడుతున్న 76వ నెలనెలా వెన్నెల అభ్యుదయ సాంస్కృతిక కదంబాన్ని ఈ నెల 19వ తేదీన(ఆదివారం) నిర్వహిస్తున్నట్లు అన్నాబత్తుల రవీంద్రనాథ్ కళా సాంస్కృతిక సంస్థ(ఆర్క్స్) అధ్యక్ష, కార్యదర్శులు మోటమర్రి జగన్మోహన్‌రావు, ఏఎస్ కుమార్‌లు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో సాయంత్రం 6 గంటల నుంచి నిర్వహించబడే ఈ కార్యక్రమంలో ప్రదర్శించే నాటికలు, నాట్యాలకు ఖమ్మం కళా పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ నాగబత్తిని రవి సతీమణి మాలతి స్మృత్యర్థం గౌరవ పారితోషకాన్ని అందిస్తున్నట్లు తెలిపారు. కళాకారులు, కళాభిమానులు సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

బీజేపీ నాటకాన్ని తిప్పికొట్టండి..

ఖమ్మం మామిళ్లగూడెం: షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ అనేది రాజ్యాంగ విరుద్ధమని, బీజేపీ ఆడుతున్న ఎస్సీ వర్గీకరణ నాటకాన్ని తిప్పికొట్టాలని యూనిటీ ఆఫ్ మాల జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం జిల్లా అధ్యక్షుడు కందుల ఉపేందర్ అధ్యక్షతన ఖమ్మం అంబేడ్కర్ భవన్‌లో జరిగిన సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడారు. బీజేపీ మనువాదాన్ని స్థిరపరచడానికి మంద కృష్ణ మాదిగతో కలిసి దళితుల హక్కులను కాలరాసి ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయాన ఇచ్చే హామీలు, బీజేపీ మోసపూరిత మాటలను నమ్మొద్దని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ కమిషన్‌ను సంప్రదించకుండా జరిగే వర్గీకరణ చెల్ల నేరదన్నారు. దళితులలోని కులాల మధ్య చిచ్చుపెట్టి వారి ఐక్యతను దెబ్బతీసే వర్గీకరణ అనేది దళిత జాతి మనుగడకే ప్రమాదమన్నారు. ఈ సమావేశంలో నాయకులు గులగట్టు ఎల్లయ్య, శౌరి, నాగలక్ష్మి, ఉప్పలమ్మ, మధు, వెంకటేశ్, శివయ్య, రవి, రాంబాబు, ఆనందరావు, కిరణ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

అన్నదానం..


భోజనం వడ్డిస్తున్న ప్రియాంకరెడ్డి

ఖమ్మంరూరల్: ఖమ్మంకు చెందిన ప్రియాంకరెడ్డి మండలంలోని పెదతండాలో గల మెఫీ మానసిక దివ్యాంగుల కేంద్రంలోని 55 మంది పిల్లలకు ఒక రోజుకు సరిపడా భోజనం అందించారు. ఈ సందర్భంగా ప్రియాంకరెడ్డి మాట్లాడుతూ.. ఇక్కడ మానసిక దివ్యాంగుల పిల్లలను చేరదీసి వారి ఆలనా పాలనా చూస్తున్న కేంద్ర నిర్వాహకులు పద్మ సేవలు ఎంతో ప్రశంసనీయమని, ప్రతి ఒక్కరూ తమకు తోచిన సాయం కేంద్రానికి అందించాలని పేర్కొన్నారు. ఈమేరకు పద్మ ప్రియాంకరెడ్డికి కృతజ్ఞతలు తెలిపగా.. కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

ఖమ్మంమయూరిసెంటర్: వచ్చే నెల 3న ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా 1, 2, 3 తేదీల్లో ఖమ్మం జిల్లా దివ్యాంగుల సేవా సమితి ఆధ్వర్యాన దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహించనున్నారు. ఈ క్రీడాపోటీల ముగింపు ఉత్సవాలకు హాజరు కావాల్సిందిగా మంగళవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి ప్రతినిధులు ఎంపీ వద్దిరాజు రవిచంద్రను ఆహ్వానించగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఇనప ఉపేందర్, మోరం నాగేశ్వరరావు, మాతంగి వీరబాబు, గుంటులూరి రాంబాబు, భూలక్ష్మి, ప్రసన్న తదితరులు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల తనిఖీ

నేలకొండపల్లి: మండలంలోని పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ జె.బాబ్జిప్రసాద్ మంగళవారం తనిఖీ చేశారు. ఈమేరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి బూత్ లెవల్ అధికారులతో మాట్లాడారు. ఈనేపథ్యాన పలు పోలింగ్ కేంద్రాలలో నెలకొన్న సమస్యలపై సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ.. సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా అన్ని పోలింగ్ కేంద్రాలలో తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఆయన వెంట మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌రావు, పంచాయతీ కార్యదర్శి దేవేందర్, హెచ్ఎం గోపగాని రమేశ్, బూత్‌లెవల్ అధికారులు పాల్గొన్నారు.

ఆర్టీసీలో మధుమేహ అవగాహన సదస్సు

ఖమ్మం మామిళ్లగూడెం: ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం ఖమ్మం ఆర్టీసీ కొత్త బస్టాండ్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ వైద్యుడు గిరిసింహరావు మాట్లాడుతూ.. చెడు వ్యసనాల నుంచి వ్యాపకాల వైపు మారాలన్నారు. క్రమం తప్పకుండా వ్యాయామం, యోగ చేయాలని సూచించారు. గ్లోబల్ డయాబెటిక్ వాక్ కార్యక్రమాన్ని ఆర్టీసీ సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం పవిత్ర, ఖమ్మం డీఎం బి.శ్రీనివాస్, డిపో సీఐ రామిశెట్టి రామయ్య, ఎస్ఎం రామకృష్ణ, శ్రీనివాసరావు, గుండు మాధవరావు, సీతారామారావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాలు ముమ్మరం

పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయం

ఖమ్మంరూరల్/తిరుమలాయపాలెం: పాలేరులో ఎర్రజెండా ఎగరడం ఖాయమని పాలేరు సీపీఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం ఖమ్మంరూరల్, తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో తమ్మినేని ప్రచారం నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాల్లో సీపీఎం నాయకులు వి.సుదర్శన్‌రెడ్డి, బండి రమేశ్, పి.సంగయ్య, పొన్నం వెంకటరమణ, షేక్ బషీరుద్దీన్, కొమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఒక్క చాన్స్ ఇవ్వండి..

ఖమ్మంఅర్బన్: గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఖమ్మంలో తనను గెలిపించాలని ఖమ్మం జనసేన అభ్యర్థి మిరియాల రామకృష్ణ కోరారు. నగరంలోని పలు డివిజన్లలో ప్రచారం నిర్వహించగా.. జనసేన ఎన్నికల పర్యవేక్షకుడు ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ,కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ,కుమలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బీజేపీతోనే అభివృద్ధి..

కూసుమంచి: బీజేపీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలో బీజేపీ పాలేరు అభ్యర్థి నున్నా రవికుమార్ ఎన్నికల ప్రచారాన్ని చేపట్టగా.. శ్రీధర్‌రెడ్డి మాట్లాడారు. ఈ ప్రచారంలో నాయకులు విద్యాసాగర్, తక్కెళ్లపల్లి నరేందర్, వెంకటేశ్వర్లు, వీరభద్రం, ఉపేందర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి ప్రసాద్ గెలుపునకు ప్రచారం..

కూసుమంచి: బహుజన్ ముక్తి పార్టీ పాలేరు నియోజకవర్గ అభ్యర్థి మట్టి ప్రసాద్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం కూసుమంచిలో ప్రచారం నిర్వహించగా.. లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్ నాయక్, ఉపాధ్యక్షుడు భద్రూనాయక్ పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రవిందర్ నాయక్, నరేందర్, వీరన్న, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం పోరాట ఫలితమే పాత బస్టాండ్ కొనసాగింపు..

ఖమ్మంమయూరిసెంటర్: సీపీఎం పోరాట ఫలితమే పాత బస్టాండ్ కొనసాగించారని ఆ పోరాటానికి నాయకత్వం వహించిన తనకు ఓటు వేయాలని సీపీఎం ఖమ్మం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ అన్నారు. నగరంలోని వన్‌టౌన్ ప్రాంతంలో సీపీఎం అభ్యర్థి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ అఫ్రోజ్ సమీనా, నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించగా.. సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్‌తో పాటు జబ్బార్, ఖయూం, రమేశ్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన డిప్యూటీ మేయర్

కండువా కప్పి ఆహ్వానించిన తుమ్మల


డిప్యూటీ మేయర్ ఫాతిమాకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుతున్న తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహర, ఆమె భర్త, సుడా డైరెక్టర్ ఎండీ.ముక్తార్ మంగళవారం కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం తుమ్మల మాట్లాడుతూ తాను మంత్రిగా ఉన్నప్పుడు ఒక్కసారి కూడా మేయర్ పాపాలాల్‌కు ఫోన్ చేయలేదని, కానీ ఇప్పుడు అవినీతి, అక్రమ పాలన సాగుతోందని విమర్శించారు. తన హయాంలో కార్పొరేటర్లు గౌరవంగా బ్రతికితే, ఇప్పుడా పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, సైదులునాయక్, రఫీదాబేగం, గజ్జెల లక్ష్మి, మలీదు వెంకటేశ్వర్లు, మిక్కిలినేని మంజుల, ముస్తఫా, నారాయణరావు, వీరేందర్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..

ఖమ్మంవన్‌టౌన్/రఘునాథపాలెం: మరికొద్ది రోజుల్లోనే కాంగ్రెస్ నేతృత్వాన ప్రజల ప్రభుత్వం రానుందని.. ఆ వెంటనే సోనియాగాంధీ ప్రకటించిన విధంగా ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేసి తీరుతామని కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఖమ్మంలోని పలు డివిజన్లతో పాటు రఘునాథపాలెం మండలంలోని వివిధ గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ఇక తుమ్మల సతీమణి భ్రమరాంబ సైతం పలు డివిజన్లలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, ఎంపీపీ గౌరి, నాయకులు తుపాకుల యలగొండలస్వామి, బిక్కసాని నాగేశ్వరరావు, ముజాహిద్ హుస్సేన్, చావా నారాయణరావు, పోట్ల వీరేందర్, మువ్వా లక్ష్మి, లక్ష్మీకుమారి, మానుకొండ రాధాకిశోర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు కరెంట్ కోత

ఖమ్మంగాంధీచౌక్: లో ఓల్టేజ్ సర్క్యూట్ బ్రేకర్ (ఎల్వీ బ్రేకర్) నిర్వహణ పనుల కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఖమ్మం నగరంలోని శ్రీనివాసనగర్, ప్రకాశ్‌నగర్, ధంసలాపురం, సీతారాంపురం వ్యవసాయ సర్వీసులకు కరెంట్ ఉండదని ఏడీఈ రమేశ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రకాశ్‌నగర్ సబ్ స్టేషన్ పరిధిలో..

ఖమ్మం టౌన్-1 సెక్షన్ పరిధిలోని ప్రకాశ్‌నగర్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ గాంధీచౌక్ 11 కేవీ లైన్ మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేస్తున్నట్లు ఏఈ మాల్విక మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ప్రకాశ్‌నగర్ ఆటోస్టాండ్, పరుచూరి వారి వీధి, బీజాలవారి తోట, జహీర్‌పుర స్కూల్ లైన్, సాయిలీల కోల్డ్ స్టోరేజ్ లైన్ తదితర ప్రాంతాల్లో అంతరాయం కలుగుతుందని, వినియోగదారులు సహకరించాలని ఏఈ కోరారు.

సహకార వారోత్సవాలు

కూసుమంచి: సహకార వారోత్సవాల సందర్భంగా మండలంలోని పలు సొసైటీలు, బ్యాంకుల్లో మంగళవారం సహకార పతాకాలను అధికారులు ఘనంగా ఎగురవేశారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్లు, సహకార సంఘాల సీఈఓలు మాట్లాడుతూ.. సహకార వ్యవస్థ పటిష్టతకు రైతులు సహకరించాలని కోరారు.

మహిళలకు రక్షణ కరువు..


సమావేశంలో పాల్గొన్న అమర్జహ బేగ్, దొబ్బల సౌజన్య, మహిళా కార్పొరేటర్లు

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని ఏఐసీసీ మహిళా ప్రతినిధి, ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అమర్జహబేగ్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, కార్పొరేటర్లు మంజుల, రఫీదాబేగం, గజ్జెల లక్ష్మిలు ఆరోపించారు. మంగళవారం నగరంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో అక్రమాలపై పోరాటం చేస్తున్న ముస్తఫాను అడ్డుకోలేక ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన మహిళా కార్పొరేటర్ రఫీదాబేగంపై బైండోవర్ కేసులు పెట్టడం సిగ్గుచేటన్నారు. మహిళలకు రక్షణ కల్పించాలంటే అది ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు రావూరి కరుణ, పాకాలపాటి విజయనిర్మల తదితరులు పాల్గొన్నారు.